RNI NO.APTEL/2012/53127 TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక The Voice of Telangana
బుధవారం । 29 । జూలై । 2026

## ఇంకుడు గుంతల నిర్మాణం తప్పనిసరి

## జలసిరి అవగాహన సమావేశంలో డీఆర్డీఓ గీత



**శంకరపట్నం, జూలై 28 (తెలంగాణ వాణి)**
ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ప్రతి గ్రామంలో ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని డి ఆర్ డి ఓ గీత సూచించారు. మంగళవారం కరీంనగర్ జిల్లా శంకర పట్నం మండల కేంద్రం కేశవపట్నం రైతు వేదికలో తెలంగాణ జలసిరి పోస్టర్‌ను సర్పంచులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేయబడిన సమావేశంలో సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులు, స్వశక్తి మహిళా సంఘాలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ప్రజలందరూ మురుగునీటి సమస్య నివారణకు ఇంకుడు గుంతలు నిర్మించాలని సూచించారు. దీంతో మురుగునీటి దుర్వాసన నివారించవచ్చు, పర్యావరణాన్ని రక్షించుకోవచ్చని తెలిపారు. ప్రతి గ్రామపంచాయతీ కార్యాలయ భవనంలో, ప్రభుత్వ కార్యాలయ భవనాల ఆవరణలో, ప్రభుత్వ పథకం క్రింద నిర్మిస్తున్న ప్రతి ఇందిరమ్మ ఇంటి ఆవరణలో తప్పకుండా ఇంకుడు గుంతలను నిర్మించాలని ఆదేశించారు. గ్రామాల్లో మరుగుదొడ్ల నివారణలో పురోగతి లేని పంచాయతీ కార్యదర్శులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రభాకర్, ఏపీఓ శారద, ఏపీఎం శ్రీనివాస్, ఎస్‌బీఎం రమేష్, మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, అధికారులు, స్వశక్తి మహిళా సంఘాల ప్రతినిధులు సభ్యులు పాల్గొన్నారు.

## వీణవంకలో( బి ల్ ఒ )లతో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సమావేశం



**వీణవంక, జూలై 28, (తెలంగాణ వాణి ప్రతినిధి) :**
హుజూరాబాద్ నియోజకవర్గంలోని వీణవంక మండల కేంద్రంలో బూత్ లెవల్ ఆఫీసర్లు (బి ల్ ఒ లు)తో హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని అత్యంత బాధ్యతాయుతంగా, పారదర్శకంగా నిర్వహించాలని( బి ల్ ఒ )లకు సూచించారు. ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించే లక్ష్యంతో కొత్త ఓటర్ల నమోదు, మరణించిన వారి పేర్ల తొలగింపు, చిరునామా మార్పులు, ఇతర సవరణలను నిబంధనలకు అనుగుణంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి( బి ల్ ఒ )తన పరిధిలోని ప్రతి ఇంటిని సందర్శించి, అర్హులైన ప్రతి ఒక్కరి వివరాలను నమోదు చేయాలని, ఓటరు నమోదు మరియు సవరణ ప్రక్రియను 100 శాతం పూర్తి చేసేలా కృషి చేయాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని పేర్కొంటూ, అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి మిస్ కాకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. అనంతరం (బి ల్ ఒ )లు ఎదుర్కొంటున్న సమస్యలు, ఓటరు నమోదు ప్రక్రియలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఎమ్మెల్యే చర్చించారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు సవరణ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో సంబంధిత ఎన్నికల అధికారులు, (బి ల్ ఒ )లు తదితరులు పాల్గొన్నారు

## సర్ ప్రక్రియలో సత్తుపల్లి రెండో స్థానం

## బీఎల్‌ఏలను అభినందించిన

## ఎమ్మెల్యే రాగమయి దయానంద్



**తల్లాడ, జూలై 28 (తెలంగాణ వాణి):**
ఖమ్మం జిల్లాలో సర్ () ప్రక్రియలో పాలేరు తొలి స్థానం, సత్తుపల్లి నియోజకవర్గం రెండో స్థానం సాధించగా, నియోజకవర్గంలో 90 శాతం ప్రక్రియ పూర్తవడంపై ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి దయానంద్, డీసీసీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. సత్తుపల్లిలో నిర్వహించిన బీఎల్‌ఏల సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఓటర్ల జాబితా నమోదు, సవరణలు, పార్టీ బలోపేతంలో బీఎల్‌ఏల పాత్ర కీలకమని పేర్కొన్నారు. సర్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసేందుకు కృషి చేసిన బీఎల్‌ఏలు, నియోజకవర్గ ఇన్‌చార్జి రాయల రామును అభినందించారు. డీసీసీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ, సర్ ప్రక్రియను గ్రామాల్లో వంద శాతం పూర్తి చేసిన తొలి 100 మంది బీఎల్‌ఏలకు టీపీసీసీ ఆదేశాల మేరకు రాహుల్ గాంధీని కలిసే అవకాశం కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల పార్టీ అధ్యక్షులు గొడుగునూరి లక్ష్మిరెడ్డి బిఎల్ఎ ల సత్తుపల్లి నియోజకవర్గం ఇన్చార్జి రాయల రాము, ఖమ్మం జిల్లా కమిటీ ముఖ్య నాయకులు ,తల్లాడ మండలం ముఖ్య నాయకులు వివిధ గ్రామాల సర్పంచ్‌లు,ఉప సర్పంచ్ లు,బిఎల్‌ఏలు, మండల స్థాయి ప్రజాప్రతినిధులు, నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# దివ్యాంగుల సంక్షేమమే సమాజ అభివృద్ధికి నిజమైన కొలమానం : గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా

### స్వీకార్ సేవలు సమాజానికి ఆదర్శప్రాయం
### దివ్యాంగులకు సమాన అవకాశాలు కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత
### స్వీకార్ మల్టీస్పెషాలిటీ రిహాబిలిటేషన్ సెంటర్ స్వర్ణోత్సవాల్లో గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా



**హైదరాబాద్:జూలై 28,(తెలంగాణ వాణి ప్రతినిది)**
దివ్యాంగులు, ప్రత్యేక అవసరాలు ఉన్న పౌరుల సంక్షేమమే నాగరిక సమాజం,సంక్షేమ రాజ్యానికి నిజమైన అభివృద్ధి సూచిక అని తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా అన్నారు. మంగళవారం సికింద్రాబాద్ లోని స్వీకార్ మల్టీస్పెషాలిటీ రిహాబిలిటేషన్ సెంటర్ స్వర్ణోత్సవ వేడుకలకు గవర్నర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సెంటర్‌లోని వివిధ విభాగాలను సందర్శించి వైద్య, పునరావాస సేవలను పరిశీలించారు. నిర్వాహకులు,వైద్యులు, సిబ్బందితో మాట్లాడి సేవల గురించి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం అక్కడ శిక్షణ పొందుతున్న దివ్యాంగ పిల్లలను ఆప్యాయంగా పలకరించి వారితో కరచాలనం చేశారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ, స్వీకార్ కేవలం వైద్య లేదా పునరావాస కేంద్రం మాత్రమే కాకుండా సేవా భావం, కరుణ, నిస్వార్థ అంకితభావానికి ప్రతీకగా నిలిచిన సంస్థ అని కొనియాడారు. ఒకే వేదికపై అన్ని వయస్సుల దివ్యాంగులకు వైద్యం, పునరా వాసం, ప్రత్యేక విద్య, కౌన్సెలింగ్, ఉపాధి నైపుణ్య శిక్షణ వంటి సమగ్ర సేవలు అందించడం ప్రశంసనీయమన్నారు. ఇలాంటి సమీకృత సేవల ద్వారా దివ్యాంగులతో పాటు వారి కుటుంబాల్లోనూ ఆత్మవిశ్వాసం, ఆశావాదం పెంపొందుతాయని పేర్కొన్నారు. సమాజంలోని అత్యంత సున్నిత వర్గాల పట్ల చూపే బాధ్యత, కరుణ ద్వారానే ఒక రాష్ట్ర గొప్పతనం అంచనా వేయబడు తుందని అన్నారు. పట్టణాలకు మాత్రమే పరిమితం కాకుండా గ్రామీణ, వెనుకబడిన ప్రాంతాలకు కూడా సేవలను విస్తరిస్తున్న స్వీకార్ సంస్థ సేవలు ఆదర్శప్రాయమని గవర్నర్ అభినందించారు. సమాజంలోని చివరి వ్యక్తికి సేవలు అందించడం మానవతా విలువలకు నిదర్శనమే కాకుండా దేశ నిర్మాణంలో కీలక భాగమని పేర్కొన్నారు. సంస్థలో శిక్షణ పొందుతున్న పునరావాస నిపుణులు దేశవ్యాప్తంగా వేలాది కుటుంబాలకు సేవలందించడం గర్వకారణమన్నారు. ప్రత్యేక అవసరాలు ఉన్న చిన్నారులను సమాజ ప్రధాన స్రవంతిలోకి తీసుకురావడానికి కృషి చేస్తున్న సంస్థ వ్యవస్థాపకులు, నిర్వాహకులు, వైద్యులు, ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సేవకుల సేవలను అభినందించారు. మహాత్మా బుద్ధుడు చెప్పిన కరుణే మానవత్వానికి హృదయం అనే సందేశాన్ని గుర్తుచేస్తూ, భారతీయ సంస్కృతిలోని సర్వే భవంతు సుఖినః, సర్వే సంతు నిరామయాః అనే భావనను ప్రతి ఒక్కరూ ఆచరించాలని సూచించారు. రాష్ట్ర ప్రథమ పౌరుడిగా సమాన అవకాశాలు కలిగిన సమ్మిళిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తోడ్పడాలని గవర్నర్ పిలుపునిచ్చారు. శారీరక, మానసిక పరిమితుల కారణంగా ఎవరూ వెనుకబడకుండా చూడాల్సిన బాధ్యత సమాజంపై ఉందన్నారు. నవీన సేవలు, మానవీయ విలువలతో స్వీకార్ సంస్థ మరెన్నో జీవితాల్లో ఆశ, ఆత్మనిర్భరత వెలుగులు నింపాలని ఆకాంక్షిస్తూ, సంస్థకు తనపూర్తిమద్దతుఉంటుందనిగవర్నర్ తెలిపారు.

**ప్రత్యేక ఒలింపిక్స్‌లో భారత క్రీడాకారుల ప్రతిభ ప్రశంసనీయం**
గత సంవత్సరం జరిగిన ప్రత్యేక ఒలింపిక్స్‌లో భారత దివ్యాంగ క్రీడాకారులు అద్భుత ప్రతిభ కనబరిచి 33 పతకాలు సాధించి దేశానికి గర్వకారణంగా నిలిచారని గవర్నర్ గుర్తు చేశారు. తోడ్పాటు ,సహకారం అందిస్తే దివ్యాంగ చిన్నారులు రాణిస్తారని చెప్పేందుకు ఇదొక ఉదాహరణ అని అన్నారు.

**లోక్ భవన్ నుంచి రూ.5 లక్షల ఆర్థిక చేయూత**
స్వీకార్ మల్టీస్పెషాలిటీ రిహాబిలిటేషన్ సెంటర్‌కు లోక్ భవన్ తరఫున రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందజేయనున్నట్లు గవర్నర్ ప్రకటించారు. త్వరలోనే సంస్థ అధ్యక్షుడితో చర్చించి సెంటర్‌కు అవసరమైన వాటిని ఈ నిధులతో సమకూర్చుతామని తెలిపారు. ప్రభుత్వం తరపున కూడా అవసరమైన సహకారం అందేలా కృషి చేస్తానని చెప్పారంఈ సందర్భంగా కమిటీ సభ్యులు, పాట్రన్లు, వైద్యులు,బోధకులు, దాతలు, సెంటర్ అభివృద్ధికి సహకరిస్తున్న ప్రముఖులను గవర్నర్ శాలువాలు, జ్ఞాపికలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్వీకార్ మల్టీస్పెషాలిటీ రిహాబిలిటేషన్ సెంటర్ అధ్యక్షులు డా.పి. హనుమంతరావు,ఫౌండర్ సభ్యులు డా.వి.వి.ఎస్. శర్మ, బోర్డు సభ్యులు, పాట్రన్లు,దాతలు,శిక్షకులు, వైద్యులు,పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ పీఎస్ డ్రంకెన్ డ్రైవ్ కేసుల విచారణపై వివరాలు వెల్లడించిన సీపీ గౌస్ ఆలం



**కరీంనగర్:జులై 28 (తెలంగాణ వాణి ప్రతినిది)**
ట్రాఫిక్ పోలీసు స్టేషన్ లో జరిగిన అంతర్గత విచారణ లో భాగంగా,మే 19న పద్మనగర్‌కు చెందిన బేతి రాజేందర్ (50) అనే వ్యక్తి డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో ఆర్ఎస్సై శ్రీకాంత్‌కు పట్టుబడ్డాడు. అయితే నిందితుడు కోర్టుకు హాజరుకాకుండానే కేసు డిస్పోజ్ అయినట్లు తేలింది. ఈ కేసుకు సంబం దించిన పూర్తి వివరాలు సేకరించి అట్టి నివేదికను డిఐజి కి సమర్పించామన్నారు. ఈ నివేదిక ఆధారం గా, నిందితుడి నుండి పదిహేను వేల రూపాయలు లంచంగా తీసుకుని, ఆర్ఎస్సై శనిగల శ్రీకాంత్, కోర్ట్ కానిస్టేబుల్ కె.సాయి కృష్ణ మరియు డీడీ డిస్పోసల్ స్టేషన్ కానిస్టేబుల్ ఎన్. కిరణ్‌లు కలిసి డూప్లికేట్ ఎస్టీసీ (సమ్మరీ ట్రయల్ కేసు )నంబర్ ను పోలీస్ సైట్‌లో నమోదు చేసి కేసును అక్రమంగా డిస్పోజ్ చేసినట్లు ఆధారాలు లభించడంతో సీపీ పంపించి న నివేదిక ఆధారంగా వారి ముగ్గురిపై శాఖాపరమైన చర్యల్లో భాగంగా ఇప్పటికే డిఐజి సస్పెన్షన్ వేటు వేశారని సీపీ స్పష్టం చేశారు. ఈ కేసు అనంతరం కరీంన గర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ తో పాటు ఇతర పోలీసు స్టేషన్ల లో నమోదు అయిన డ్రంకెన్ డ్రైవ్ కేసుల్లో సమగ్ర విచారణ కొనసాగుతోందని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం తెలిపారు. 2025 జనవరి నుండి 2026 జూన్ 30 వరకు నమోదైన డ్రంకెన్ డ్రైవ్ కేసులపై సమగ్ర విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించిన ట్లు తెలిపారు. ఈ ఆదేశాల ప్రకారం ట్రాఫిక్ పోలీసు స్టేషన్లో విచారణలో తేలిన విషయాలు113 కేసులలో డూప్లికేట్ లేదా రిపీటడ్ ఎస్ టి సి నంబర్లను గుర్తించారు. అయితే వాటిల్లో 13 కేసుల్లో మాత్రం అవినీతి జరిగినట్లు అధికారుల విచారణ లో వెల్లడైందన్నారు. 03 కేసులు:నిందితులు కోర్టుకు హాజరుకాకుండానే చెరో ఒకరు 6,000, 3,000,1,000 చొప్పున జరిమానా చెల్లించినట్లు చూపించి కేసులను తప్పుగా డిస్పోజ్ చేశారు. 10 కేసులు:కోర్టు విధించిన జరిమానా కంటే నిందితుల నుంచి మొత్తం 9,700 అదనంగా లంచంగా వసూలు చేశారు. మిగిలిన 100 కేసుల్లో నిందితులు కోర్టులో హాజరై జరిమానా చెల్లించినప్పటికీ కోర్టు రికార్డుల్లో పలు కేసుల కు డూప్లికేట్ లేదా రిపీటెడ్ ఎస్ టి సి కేటాయించినట్లు విచారణలో తేలిందన్నారు. మొత్తంగా ఇప్పటివరకు జరిగిన విచారణలో 14 కేసుల్లో 34,700 మేర అవినీతి జరిగినట్లు తేలింద ని,మీడియా కథనాల్లో వస్తున్నట్లు 30 లక్షల అవినీతి జరిగిందనే వార్తల్లో ఎలాంటి వాస్తవం లేదని సీపీ స్పష్టం చేశారు. ఈ అంశంపై పూర్తిస్థాయి విచారణ ఇంకా కొనసాగు తోందన్నారు.

**వాహనదారులకు సీపీ విజ్ఞప్తి**
డ్రంకెన్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడిన నిందితులను సంబంధిత పోలీసు స్టేషన్ కోర్టులో హాజరు పరుస్తారని కోర్టు విధించిన జరిమానా ను నేరుగా కోర్టు సిబ్బందికే చెల్లించాలి. అట్టి రశీదు ను సంబంధిత పోలీసు స్టేషన్ లో సమర్పించాలి. ఎవరైనా పోలీసులు అదనపు డబ్బులు డిమాండ్ చేసినా లేదా డబ్బులు తీసుకుని కోర్టులో హాజరు పరచకుండా డిడి కేసులను డిస్పోజ్ చేస్తామని తెలిపినా వెంటనే సీపీ కార్యాలయానికి లేదా ఏసీబీ కార్యాలయానికి సమాచారం అందించాలి.

## యువత భవిష్యత్తును దోచుకుంటున్న పాలకులపై ఉద్యమిద్దాం :జాగీర్ సత్యనారాయణ

**హుస్నాబాద్ జూలై 28 (తెలంగాణ వాణి ఆర్.సి)**
హుస్నాబాద్ పట్టణం లోని స్థానిక సిపిఐ కార్యాలయం అనబేరి సింగిరెడ్డి అమరుల భవన్‌లో ఏఐవైఎఫ్ జిల్లానాయకులు బిచ్చాల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎఐవైఎఫ్ మాజీ రాష్ట్ర నాయకులు సీపీఐ హుస్నాబాద్ నియోజకవర్గ కన్వీనర్ జాగీర్ సత్యనారాయణ మాట్లాడుతూ యువత నేడు తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటోందన్నారు, నిరుద్యోగం, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో జాప్యం,కాంట్రాక్టు,ఔట్‌సోర్సింగ్ విధానాలు, పరిశ్రమల కొరత, నైపుణ్యాభివృద్ధి అవకాశాల లేకపోవడం, రైతు కుటుంబాల యువత ఇబ్బంది పడుతున్నారు ప్రభుత్వ విద్య ,వైద్య రంగాల నిర్లక్ష్యం, వంటి సమస్యలు యువత భవిష్యత్తును చీకటిలోకి నెట్టుతున్నాయన్నారు . ప్రజల పన్నులతో నడవాల్సిన ప్రభుత్వ వ్యవస్థలను నిర్వీర్యం చేసి, కార్పొరేట్ ప్రయోజనాల కోసం యువత జీవితాలతో చెలగాటమాడుతున్న పాలకులపై యువజనులు గాపోరాటం చేయాలన్నారు. అభివృద్ధి అంటే కేవలం ప్రకటనలు కాదని, శాశ్వత ఉద్యోగాల కల్పనతోనే సాధ్యమని స్పష్టం చేశారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి హుస్నాబాద్ మాజీ వైస్ ఎంపిపి గడిపే మల్లేష్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నీట్ పరీక్షల నిర్వహణ లోపారదర్శకత, విద్యార్థులకు న్యాయం, విద్యా వ్యవస్థ పరిరక్షణ కోసం ఢిల్లీలో కొనసాగిన విద్యార్థి యువజన ఉద్యమాలు దేశ యువత ఆవేదనకు ప్రతీకగా కేంద్రం మెడలు వంచిన వారి పోరాటం చరిత్రలో నిలుస్తుందన్నారు. విద్యను హక్కుగా కాకుండా వ్యాపారంగా మార్చే విధానాలు, పరీక్షల నిర్వహణలో లోపాలు, విద్యార్థుల భవిష్యత్తును అనిశ్చితిలోకి నెట్టే పరిస్థితులపై కేంద్ర ప్రభుత్వం వెంటనే బాధ్యత వహించిసమగ్రసంస్కరణలు చేపట్టాలని విద్యను వైద్యాన్ని కార్పొరేట్ లాభాల సాధనంగా కాకుండా రాజ్యాంగ బద్ధమైన హక్కుగా పరిరక్షించాలన్నదే ఏఐఎఫ్ ఉద్యమాల ప్రధాన లక్ష్యంగా పోరాడాలన్నారు. ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు జనగాం రాజ్ కుమార్ మాట్లాడతూ దేశంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రైవేటీకరణ, కార్మిక వ్యతిరేక విధానాలు, విద్య ఉపాధి రంగాలపై పెరుగుతున్న కార్పొరేట్ ఆధిపత్యం యువత ఆశయాలను దెబ్బతీస్తున్నాయన్నారు. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం కూడా నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను వేగంగాఅమలు చేయాల్సిన బాధ్యత నుంచి తప్పించు కోకూడదన్నారు. ఈ పరిస్థితుల్లో యువతను ఐక్యం చేసి, విద్య ఉపాధి సామాజిక న్యాయం కోసం ఉద్యమాలను మరింత ఉధృతం చేయడం ఎఐవైఎఫ్ తీసుకుందన్నారు. ఈ మహాసభలో ఎఐవైఎఫ్ నాయకులు మేడవేణి చిరంజీవి, జాగిరి సాయి కృష్ణ, భూక్యా గణేష్, దొంతర బోయిన రజిత,ఎండీ అన్వర్, అభిలాష్, మహేందర్, చరణ్, మొరే సాత్విక్, రాజేష్, అంత డుపుల సాకేత్, అభిరామ్ ఇరు మండలాల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







# సమయానికి రాని ఆదర్శ పాఠశాల ఆర్టీసీ బస్సు



**కోరుట్ల రూరల్, జూలై 28, (తెలంగాణ వాణి )**
కోరుట్ల మండలంలోని కల్లూరు ఆదర్శ పాఠశాల వెళ్లే మోహన్ రావుపేట్, చిన్నమెట్ పల్లి, వెంకటపూర్ విద్యార్థులకు సరైన సమయానికి ఆర్టిసి బస్సు రాక నానా తిప్పలు పడుతున్న విద్యార్థులునిత్యం ఈ సమయానికి బస్సు వస్తుందో తెలియక సతమతమవుతున్న విద్యార్థులు విద్యార్థి ఎనిమిది గంటల వరకె స్టాప్ వద్ద వచ్చి కూర్చుని ఎదురుచూస్తున్న విద్యార్థులు ఆదర్శ పాఠశాల చేరుకునే సమయానికి ఒక సబ్జెక్టు పోతుందంటున్న విద్యార్థులు ఏదో ఒక రోజు కాకుండా నిత్యం సమయపాలన బస్సుకు లేకుండా ఉంటుందని విద్యార్థుల తల్లిదండ్రుల తల్లిదండ్రులు అంటున్నారు. తొమ్మిది వరకే విద్యార్థులు పాఠశాలలో ఉండే విద్యార్థులు బస్టాప్ లోనే ఉంటున్నారని తల్లిదండ్రుల ఆవేదన

## కంకట జెడ్పీ ఉన్నత పాఠశాలలో డిజిటల్ అడుగులు

### విద్యార్థుల భవిష్యత్‌కు కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు
### సర్పంచ్ సిందేకార్ సాహెబ్ రావు చొరవకు అభినందనలు





**సారంగాపూర్, జూలై 28 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
ప్రస్తుత డిజిటల్ యుగంలో విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అవసరమని గుర్తించిన కంకట గ్రామ సర్పంచ్ సిందేకార్ సాహెబ్ రావు వినూత్న చర్యకు శ్రీకారం చుట్టారు. గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల కోసం ప్రత్యేకంగా కంప్యూటర్ ల్యాబ్‌ను ఏర్పాటు చేయించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కూడా ఆధునిక సాంకేతిక విద్య అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు సర్పంచ్ తెలిపారు. పాఠశాల స్థాయి నుంచే కంప్యూటర్ విద్యపై అవగాహన పెంపొందితే విద్యార్థులు భవిష్యత్‌లో ఉన్నత అవకాశాలను అందిపుచ్చుకోగలరని, కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు ద్వారా విద్యార్థులకు డిజిటల్ విద్య, ఆన్‌లైన్ అభ్యాసం, సాంకేతిక నైపుణ్యాల అభివృద్ధికి ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇలాంటి సదుపాయాలు కల్పించడం విద్యా ప్రమాణాల పెంపునకు దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాదు విజయకుమార్ మాట్లాడుతూ విద్యార్థుల అభివృద్ధికి సహకరించిన సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కుంటోల్ల లస్మన్న, మాజీ సర్పంచ్ టీకం జగదీశ్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యను నిర్లక్ష్యం చేస్తే సహించం: సీపీఎం





**కొత్తగూడెం, జులై (తెలంగాణ వాణి)**
ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించకపోతే పాలకులకు ప్రజలు తగిన బుద్ధి చెబుతారని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్ అన్నారు. సీపీఎం కొత్తగూడెం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కూలీలైన్ ప్రభుత్వ పాఠశాలలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్, పట్టణ కమిటీ సభ్యులు సూరం ఐలయ్య, నాయకులు వై. వెంకటేశ్వరరావు, గుగులోత్ గణేష్, రాజు, షేక్ అల్తాఫ్ బృందం నిర్వహించిన సర్వేలో పలు సమస్యలు వెలుగులోకి వచ్చాయని తెలిపారు. వంద మందికి పైగా విద్యార్థులు ఉన్న పాఠశాలలో ఒక్కరే శాశ్వత ఉపాధ్యాయుడు ఉండటంతో విద్యాబోధన ఇబ్బందికరంగా మారిందన్నారు. పాఠశాలలో తాగునీటి సమస్య, తరగతి గదుల కొరత, వర్షాకాలంలో బురద సమస్యలు ఉన్నాయని పేర్కొన్నారు. ఐదు తరగతి గదులు అవసరం ఉండగా మూడు మాత్రమే ఉండడంతో రెండు తరగతులను కలిపి బోధిస్తున్నారని, దీంతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేదని విమర్శించారు. మంచినీటి సౌకర్యం కోసం బోరు, మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగుపరచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## కొత్తగూడెం ఏరియాకు సేవలందించిన జీఎం షాలెంరాజుకు ఘన సత్కారం



**కొత్తగూడెం సింగరేణి, జులై 28 (తెలంగాణ వాణి)**
కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలెంరాజు పదవీవిరమణ సందర్భంగా ఏరియా స్టోర్స్‌లో అధికారులు, ఉద్యోగులు, కార్మిక సంఘాల నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కొత్తగూడెం ఏరియా అభివృద్ధికి షాలెంరాజు విశేష కృషి చేశారని కొనియాడారు. బొగ్గు ఉత్పత్తి పెంపు, కార్మిక సంక్షేమం, భద్రతా ప్రమాణాల అమలు, మౌలిక వసతుల కల్పనలో ఆయన సేవలు అభినందనీయమన్నారు. రామవరం డిస్పెన్సరీ పునఃప్రారంభం, రుద్రంపూర్ జయశంకర్ మైదానం అభివృద్ధి, ప్రగతి వనం పార్కు ఏర్పాటు వంటి కార్యక్రమాలు ఆయన సేవలకు నిదర్శనమని పేర్కొన్నారు. క్రమశిక్షణతో అండర్ మేనేజర్ స్థాయి నుంచి జీఎం స్థాయికి ఎదిగిన ఆయన ప్రస్థానం యువ అధికారులకు ఆదర్శమని తెలిపారు. షాలెంరాజు పదవీవిరమణ అనంతరం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జీఎం గోవిందరావు, ఏరియా ఇంజనీర్ విత్తనాల రామకృష్ణ, వీకే కోల్ మైన్ పీవో ఎం. నరసింహారావు, ఏరియా స్టోర్స్ హెచ్‌వోడీ మైనేని శ్రీనివాసరావు, స్టార్ ఇంజనీర్ భాస్కర వెంకట రమణ, మేనేజర్ మురళి, సేఫ్టీ ఆఫీసర్ అనిల్, వెల్ఫేర్ ఆఫీసర్ విక్టర్, ఏఐటీయూసీ పిట్ కార్యదర్శి శ్రీనివాస్ (కమల్), ఐఎన్‌టీయూసీ పిట్ కార్యదర్శి నటరాజ్, నాయకులు సాంబమూర్తి, అవినాష్, నరేందర్, నాగేశ్వరరావు, నరేష్, సురేష్, సాగర్, గావిని నాగరాజు, లకవత్ వెంకటేశ్వర్లు, రాజేష్, సుబ్రమణ్యం, మెయిన్, లికిత్, గంగాధర్, సామల నరేందర్, ఉద్యోగులు, డీఎల్ఆర్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ సమ్మె నోటీసుపై ఆర్ఎల్సీ సమక్షంలో రెండో విడత చర్చలు

**- రీ-మెడికల్ పరిశీలించాలని యాజమాన్యానికి సూచించిన ఆర్ఎల్సీ**





**కొత్తగూడెం, సింగరేణి, జులై 28 (తెలంగాణ వాణి)**
సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఏఐటీయూసీ ఇచ్చిన సమ్మె నోటీసుపై మంగళవారం హైదరాబాద్‌లో కేంద్ర కార్మిక శాఖ అసిస్టెంట్ లేబర్ కమిషనర్ డా. సస్వతీ రాథ్ సమక్షంలో రెండో విడత చర్చలు జరిగాయి. మెడికల్ బోర్డు అంశంపై ఏఐటీయూసీ నాయకులు మాట్లాడుతూ బోర్డు పరీక్షల్లో పారదర్శకత లోపించడంతో పలువురు కార్మికులకు అన్యాయం జరిగిందని పేర్కొన్నారు. దీనిపై స్పందించిన ఆర్ఎల్సీ, ఈ నెల 17, 18 తేదీల్లో మెడికల్ బోర్డులో పరీక్షించిన కార్మికులకు రీ-మెడికల్ నిర్వహించే అంశాన్ని పరిశీలించాలని యాజమాన్యానికి సూచించారు. సమ్మె నోటీసులోని అన్ని డిమాండ్లపై యాజమాన్యం, ఏఐటీయూసీ మధ్య ద్వైపాక్షిక చర్చలు నిర్వహించి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. తదుపరి చర్చలను ఆగస్టు 6వ తేదీకి వాయిదా వేశారు. ఆగస్టు 6లోగా సమస్యలకు పరిష్కారం లభించకపోతే ఆగస్టు 16 నుంచి అన్ని కార్మిక సంఘాలను కలుపుకుని నిరవధిక సమ్మె చేపడతామని ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ తెలిపారు.

# స్త్రీ నిధి రుణాల లావాదేవీలు పూర్తిగా డిజిటల్ పద్ధతిలోనే జరగాలి

# స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ

**నూరు శాతం రుణ రికవరీ లక్ష్యంగా సెర్ప్,మెప్మా, స్త్రీ నిధి సిబ్బంది పనిచేయాలి**

**స్త్రీ నిధి కమిటీ సమావేశాన్ని నిర్వహించిన అదనపు కలెక్టర్**



**ఖమ్మం,జూలై:28 (తెలంగాణ వాణి):-**
మహిళా సంఘాల సభ్యులు ఆర్థికంగా అభివృద్ధిచెంది,తమ ఆదాయాన్ని పెంచుకునేలా సకాలంలో రుణాలను అందిస్తూ, నూరు శాతం రికవరీ సాధించేలా స్త్రీ నిధి, సెర్ప్,మెప్మా సిబ్బంది పూర్తి సమన్వయంతో పనిచేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి.శ్రీజ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన స్త్రీ నిధి కమిటీ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ,క్షేత్రస్థాయిలో సిబ్బంది మధ్య ఎలాంటి సమన్వయ లోపం లేకుండా పరస్పరం అందుబాటులో ఉంటూ మహిళా సంఘాల ను బలోపేతం చేయాలని అన్నారు. రుణాల పంపిణీ,రికవరీ ప్రక్రియలో వెనుకబడిన సిబ్బంది పనితీరును అదనపు కలెక్టర్ సమీక్షించారు. క్షేత్రస్థాయి సమస్యలను అడిగి తెలుసుకుని,వాటిని త్వరితగతిన పరిష్కరించి నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని ఆదేశించారు. వచ్చే నెల నాటికి రికవరీ శాతం ఖచ్చితంగా 60 శాతానికి చేరాలని ,రాబోయే సమావేశంలో ప్రగతిని తానే స్వయంగా సమీక్షిస్తానని అన్నారు. మన స్త్రీ నిధి యాప్ ద్వారానే రికవరీ స్త్రీ నిధి రుణ రికవరీ ప్రక్రియ మరింత పారదర్శకంగా,వేగంగా సాగడానికి మరియు నిధులు ఎక్కడా దుర్వినియోగం కాకుండా ఉండేందుకు రికవరీ మొత్తాన్ని పూర్తిగా మన స్త్రీ నిధి యాప్ ద్వారానే సేకరించాలని ఆదేశిం చారు. యాప్‌పై ప్రతి ఎస్. హెచ్. జి మహిళకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. ఇందుకోసం పట్టణాలలో వార్డుల వారీగా,గ్రామాల్లో వీఓ (వివొ)ల వారీగా ప్రత్యేక సమావేశాలు నిర్వహించి, మహిళల మొబైల్స్‌లో యాప్ డౌన్‌లోడ్ చేయించి,రికవరీ చేసే విధానాన్ని డెమో (డెమో) పద్ధతిలో వివరంగా వివరించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ సమావేశంలో డీఆర్‌డీఓ శ్రీరామ్ మాట్లాడుతూ, గ్రామ సంఘాల్లో స్త్రీ నిధి రికవరీ నిధులను సొంతానికి వాడుకుంటూ దుర్వినియోగానికి పాల్పడిన వీఓఏ (వివోఏ)లపై చట్టపరమైన కఠిన క్రిమినల్ చర్యలు తీసుకోవడానికి రికార్డులను సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ సమీక్షా సమావేశంలో మెప్మా పీడీ,స్త్రీ నిధి రీజనల్ మేనేజర్ జి.రవీందర్ నాయక్, మెప్మా డీఎంసీ, ఏడీఎంసీ,టీఎంసీ,ఐదు టీఎల్ఎఫ్ మెప్మా సిబ్బంది,20 మండలాల ఏపీఎంలు,స్త్రీ నిధి సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.



# నూతన కార్యవర్గం ఎన్నిక



**ధర్మారం, జులై 28(తెలంగాణ వాణి )**
రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రామగుండం శాసనసభ్యులు కాంగ్రెస్ పార్టీ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ ఆదేశాల మేరకు ధర్మారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ కార్యవర్గాన్ని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా తుమ్మల తిరుపతి, ప్రధాన కార్యదర్శిగా ఓరెం చిరంజీవిలను ఏకగ్రీవంగా ఎన్నుకుని నియామక పత్రాన్ని అందించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తూ ప్రభుత్వ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందే విధంగా కృషి చేస్తూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి. ఏఎంసీ చైర్మన్ లావుడియా రుప్లా నాయక్ కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ 2 అధ్యక్షుడు కోమటిరెడ్డి రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కొత్త నరసింహులు, యూత్ కాంగ్రెస్ పార్టీ ధర్మపురి నియోజకవర్గ అధ్యక్షులు అశోద అజయ్ కుమార్, యూత్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సోగాల తిరుపతి, ఉప సర్పంచ్ ఎలిగేటి మల్లేశం, మాజీ వైస్ ఎంపీపీ మేడవేణి తిరుపతి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లు పాలకుర్తి రాజేశం గౌడ్, కాడే సూర్యనారాయణ, ఏఎంసీ డైరెక్టర్ కాంపెల్లి రాజేశం, మాజీ ఎంపీటీసీ తోడేటి రాజలింగయ్య, మాజీ ఉపసర్పంచ్ ఓడ్నాల శంకరయ్య, మాచి వి ఎస్ ఎస్ చైర్మన్ దేవి జనార్ధన్, సీనియర్ నాయకులు దాగేటి ఉదయ్, జంగ మహేందర్, కంసాని ఎల్లయ్య, పెరుమాండ్ల ప్రసాద్, దేవి అఖిల్, పాలకుర్తి సాయి, మేడ వేణి హరీష్, ఎండి రఫీక్, దేవి లావణ్య పాల్గొన్నారు.

## వృత్తి శిక్షణతో మహిళలు ఆర్థికంగా ఎదగాలి : జీఎం జివి. కిరణ్ కుమార్





**కొత్తగూడెం సింగరేణి, జులై 28 (తెలంగాణ వాణి)**
మహిళలు వృత్తి విద్యా కోర్సులను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా స్వావలంబన సాధించాలని సింగరేణి జీఎం (పర్సనల్) వెల్ఫేర్ అండ్ సీఎస్ఆర్ జి.వి. కిరణ్ కుమార్ సూచించారు. సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో కార్పొరేట్ ఏరియాలో మహిళలకు మూడు నెలల ఉచిత వృత్తి శిక్షణా కార్యక్రమాలను మంగళవారం ఆయన ప్రారంభించారు. బాబు క్యాంప్, పోస్ట్ ఆఫీస్ మహిళలకు టైలరింగ్, ఎంసీ క్వార్టర్స్, సుజాతనగర్ మహిళలకు మగ్గం వర్క్, ఎన్‌కే నగర్ మహిళలకు బ్యూటీషియన్ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శిక్షణను పూర్తిగా వినియోగించుకొని నైపుణ్యాలను పెంచుకోవాలని, అనంతరం స్వయం ఉపాధి యూనిట్లు ఏర్పాటు చేసి ఇతరులకు కూడా ఉపాధి కల్పించాలని కోరారు. శిక్షణ పూర్తిచేసిన వారికి ఖాదీ గ్రామోద్యోగ్ మహా విద్యాలయం, హైదరాబాద్ ద్వారా సర్టిఫికెట్లు అందజేయనున్నట్లు తెలిపారు. గత సంవత్సరం వృత్తి శిక్షణ పూర్తి చేసిన మహిళలకు ఈ సందర్భంగా సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిజిఎం(పర్సనల్) లు కేసా నారాయణ రావు, బి.శివ కేశవ రావు, డివై.పిఎం కే.శివ కుమార్, వెల్ఫేర్ పిఏ కే.వరప్రసాద రావు, సేవా కొ ఆర్డినేటర్ ఇజాజ్ షరీఫ్, సేవాసెక్రెటరీ మాధవీ స్వర్ణ లత, సేవా కో-ఆర్డినేటర్లు మునీలా, పుష్ప, రమాదేవి, అరుణ, పద్మావతి, దీప శిక్షకులు మరియు ఇతర సేవా సభ్యులు, అభ్యర్థులు పాల్గొన్నారు.

## సహజ సేద్యంతోనే నేలకు, పంటలకు రక్షణ: కలెక్టర్ రాజర్షిషా

**సేంద్రియ సాగు వైపు అడుగులేద్దాం**

**ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు**



**ఉట్నూర్, జులై : 28 ( తెలంగాణ వాణి )**
రసాయనిక ఎరువులను తగ్గించి, ప్రకృతి వ్యవసాయం వైపు రైతులు మొగ్గు చూపాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా పిలుపునిచ్చారు. మంగళవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఉన్నతాధికారులతో కలిసి వర్చువల్ గా నిర్వహించిన రైతు నేస్తం 100వ ఎపిసోడ్ లో ఉట్నూర్ మండల కేంద్రం రైతు వేదిక నుండి ఖానాపూర్ శాసన సభ్యులు వెడ్మ బొజ్జు, అధికారులు, రైతులతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, యూరియా, డీఏపీల మితిమీరిన వాడకం వల్ల ప్రతికూల వాతావరణ ప్రభావాలు తీవ్రమవుతాయని, ఆవు పేడ మరియు సేంద్రీయ ఎరువుల వినియోగంతో నేల సారం పెరుగుతుందని స్పష్టం చేశారు. ప్రకృతి సేద్యం చేసే రైతులకు ప్రభుత్వం అన్ని విధాలా ప్రోత్సాహం అందిస్తుందన్నారు. జిల్లాలో వర్షపాతం లోటు ఉన్నందున అంతరసేద్యం, మల్చింగ్ ద్వారా తేమను కాపాడుకోవాలని సూచించారు. భూగర్భ జలాలను పెంచేందుకు ఫార్మ్ పాండ్లు, ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ప్రత్యామ్నాయ పంటలతో పాటు ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహిస్తున్నామని, డి-పట్టా రైతులకు కూడా వెసులుబాటు కల్పిస్తూ మైక్రో ఇరిగేషన్‌పై భారీ సబ్సిడీ ఇస్తున్నామని తెలిపారు. జిల్లాకు మరో 1,350 మెట్రిక్ టన్నుల డీఏపీ రానుందని, పట్టా లేని రైతులు కూడా యాప్ ద్వారా ఎరువులు పొందే అవకాశం కల్పించామని పేర్కొన్నారు. అలాగే నానో ఎరువుల వాడకం మేలని, జొన్న కొనుగోలు బకాయిలు రూ.130 కోట్లను త్వరలోనే రైతుల ఖాతాల్లో జమ చేస్తామని హామీ ఇచ్చారు. స్థానిక ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు మాట్లాడుతూ, శాస్త్రవేత్తల సూచనల పాటిస్తూ పంటలు పండించి రైతులు బాగుపడాలని అన్నారు. మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రైతులు తమ సాగు పద్ధతుల్లో మార్పులు తెచ్చుకోవాలని, పూర్వకాలపు సేంద్రియ విధానాల వైపు మళ్లాలని పిలుపునిచ్చారు. మనుషుల నిర్లక్ష్యం, కాలుష్యం వల్లే ఎల్-నినో వంటి ప్రతికూల వాతావరణ మార్పులు సంభవిస్తున్నాయని, దీనివల్ల భవిష్యత్తులో తీవ్ర నీటి ఎద్దడి తలెత్తే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. తాగు, సాగు నీటి సంరక్షణ కోసం ప్రతి ఒక్కరూ ఇళ్లు, పొలాల వద్ద ఇంగుడు గుంతలు నిర్మించుకోవాలని సూచించారు. ప్రైవేట్ వ్యాపారులు చెప్పే ఆచరణ సాధ్యంకాని హైబ్రిడ్ విత్తనాలు, హోమియో ఫెర్టిలైజర్ల మాటలు నమ్మి మోసపోవద్దని హెచ్చరించారు. ఈ సందర్భంగా విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వ్యవసాయ అధికారులను, ఆదర్శ రైతులను కలెక్టర్, ఎమ్మెల్యే మెమెంటోలను అందజేసి అభినందించారు. అనంతరం రైతులకు మొక్కలను అందించి, రైతువేదికలో ఏర్పాటు చేసిన స్టాల్ లను సందర్శించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మోహన్ సింగ్, జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్, ఏంఆర్ఓ రఘునాథ్, ఎంపీడీవో రైసుద్దీన్, ఎడిఏలు శ్రీధర్, రామ్ కిషన్, ప్యాక్స్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, సర్పంచ్ అనిత, మండల వ్యవసాయ, వ్యవసాయ విస్తరణ, ఉద్యాన, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది, రైతులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## పెద్ది సుదర్శన్ రెడ్డి త్వరగా కోలుకోవాలని వేయి స్తంభాల దేవాలయంలో ప్రత్యేక పూజలు



**ములుగు, జూలై 29 (తెలంగాణ వాణి):**
ఇటీవల గుండెపోటుకు గురై సికింద్రాబాద్‌లోని యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పెద్ది సుదర్శన్ రెడ్డి త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షిస్తూ హనుమకొండలోని చారిత్రాత్మక వేయి స్తంభాల దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీఆర్ఎస్ ములుగు జిల్లా నాయకుడు భూక్య జంపన్న ఆధ్వర్యంలో ఆలయ అర్చకులతో అభిషేకాలు, ప్రత్యేక అర్చనలు నిర్వహించి ఆయన ఆరోగ్యం మెరుగుపడాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా భూక్య జంపన్న మాట్లాడుతూ.. పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసిన నాయకుడని, త్వరగా కోలుకుని తిరిగి ప్రజాసేవలో పాల్గొనాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

## కొండా విశ్వేశ్వర్ రెడ్డి తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి

**- టీఆర్ఎస్ ఇన్చార్జి వీరన్న**



**కొత్తగూడెం, జులై 28 (తెలంగాణ వాణి)**
నీట్ పరీక్ష పేపర్ లీకేజీ ఘటనపై విద్యార్థులు చేసిన ఆందోళనపై బిజెపి ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని టిఆర్ఎస్ పార్టీ జిల్లా ఇన్చార్జి వీరన్న డిమాండ్ చేశారు. మంగళవారం కొత్తగూడెం పట్టణంలో జరిగిన టిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. న్యూఢిల్లీలో శాంతియుతంగా నీట్ పేపర్ లీకేజీపై చర్యలు కోరుతూ ఆందోళన చేసి విజయం సాధించిన విద్యార్థులపై కొండా అనుచితంగా మాట్లాడడం సరికాదన్నారు. కేంద్ర ప్రభుత్వం తప్పు ఒప్పుకొని విద్యాశాఖ మంత్రి చేత రాజీనామా చేయడం విద్యార్థుల ఘనవిజయమని చెప్పారు. అలాంటి విద్యార్థులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. వెంటనే వ్యాఖ్యలు వెనక్కి తీసుకోకపోతే టిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని వీరన్న హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ ఇన్చార్జి వాసం రామకృష్ణ దోర, జిల్లా నాయకులు వాంకుడోతు రవి, లకావత్ సురేష్, గణేష్, రామకృష్ణ, అజ్గర్ హూస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## షాదీఖానాను గోదాముగా వినియోగించడం దారుణం: ఖాదర్ పాషా

**వనపర్తి, జూలై 28 (తెలంగాణ వాణి ప్రతినిధి):**



వనపర్తి జిల్లా కేంద్రంలో రూ. 2.80 కోట్లతో నిర్మించిన ఉర్దూ ఘర్ షాదీ ఖానాను ప్రారం భిం చకుండా వరిధాన్యం బస్తాల గోదాముగా వినియో గించడం దారుణమని టీజేఎస్ జిల్లా అధ్యక్షుడు ఖాదర్ పాషా విమర్శించారు. జిల్లా కలెక్టర్ వెంటనే జోక్యం చేసు కుని ధాన్యం బస్తాలను తొల గించి షాదీఖానాను ప్రజల వినియో గానికి అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. లేకపోతే మైనారిటీలు, స్థానిక ప్రజలతో కలిసి ఆందోళన చేపడతా మని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గండు శివ, రతన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

RNI NO.APTEL/2012/53127 TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక The Voice of Telangana
బుధవారం । 29 । జూలై । 2026

## గంజాయికి దూరంగా ఉండాలి

## ఎస్ఐ కె. తిరుపతి

### గంజాయి సేవించిన యువకుడిని పునరావాస కేంద్రానికి తరలింపు




**టేకులపల్లి, జూలై 28 (తెలంగాణ వాణి):**
యువత గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండి భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని టేకులపల్లి ఎస్ఐ కె. తిరుపతి సూచించారు. మండలంలోని సుక్కలబోడు స్టేజీ వద్ద లారీ ఆఫీస్ సమీపంలో గంజాయి సేవిస్తున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు దాడి చేసి టేకులపల్లికి చెందిన గుగులోత్ గణేష్‌ను అదుపులోకి తీసుకున్నారు. అతడిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం ఆదేశాల మేరకు భద్రాచలంలోని పునరావాస కేంద్రానికి తరలించినట్లు ఎస్ఐ తెలిపారు. గంజాయి విక్రయాలు, సేవనం, అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామని, సమాచారం అందించే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఎస్ఐ తెలిపారు. మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.

## తల్లాడ వీడీసీ చైర్మన్‌గా రెడ్డెం రామకృష్ణారెడ్డి

### మండల అధికారులు, పంచాయతీ పాలకవర్గం ఘన సన్మానం



**తల్లాడ, జూలై 28 (తెలంగాణ వాణి):**
తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ అభివృద్ధి కమిటీ (వీడీసీ) చైర్మన్‌గా నారాయణపురం గ్రామానికి చెందిన రెడ్డెం రామకృష్ణారెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మంగళవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆయనను మండల అధికారులు, పంచాయతీ పాలకవర్గం ఘనంగా సన్మానించారు. సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు (చిన్నబ్బాయి), ఎంపీడీవో శ్రీధర్ రాజు, వార్డు సభ్యులు శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ తల్లాడ గ్రామపంచాయతీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కర్నాటి లక్ష్మిరెడ్డి, ఈవో హరికృష్ణ, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సర్ ప్రక్రియలో సత్తుపల్లి రెండో స్థానం

### బీఎల్‌ఏలను అభినందించిన ఎమ్మెల్యే రాగమయి దయానంద్





**తల్లాడ, జూలై 28 (తెలంగాణ వాణి):**
ఖమ్మం జిల్లాలో సర్ ప్రక్రియలో పాలేరు తొలి స్థానం, సత్తుపల్లి నియోజకవర్గం రెండో స్థానం సాధించగా, నియోజకవర్గంలో 90 శాతం ప్రక్రియ పూర్తవడంపై ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి దయానంద్, డీసీసీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. సత్తుపల్లిలో నిర్వహించిన బీఎల్‌ఏల సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఓటర్ల జాబితా నమోదు, సవరణలు, పార్టీ బలోపేతంలో బీఎల్‌ఏల పాత్ర కీలకమని పేర్కొన్నారు. సర్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసేందుకు కృషి చేసిన బీఎల్‌ఏలు, నియోజకవర్గ ఇన్‌చార్జి రాయల రామును అభినందించారు. డీసీసీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ, సర్ ప్రక్రియను గ్రామాల్లో వంద శాతం పూర్తి చేసిన తొలి 100 మంది బీఎల్‌ఏలకు టీపీసీసీ ఆదేశాల మేరకు రాహుల్ గాంధీని కలిసే అవకాశం కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల పార్టీ అధ్యక్షులు గొడుగునూరి లక్ష్మిరెడ్డి బిఎల్ఏ ల సత్తుపల్లి నియోజకవర్గం ఇన్చార్జి రాయల రాము, ఖమ్మం జిల్లా కమిటీ ముఖ్య నాయకులు ,తల్లాడ మండలం ముఖ్య నాయకులు వివిధ గ్రామాల సర్పంచ్‌లు,ఉప సర్పంచ్ లు,బిఎల్ఏలు, మండల స్థాయి ప్రజాప్రతినిధులు, నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# అల్లునూర్‌లో జనావాసాల మధ్య స్క్రాప్ దందా

### - కార్పొరేటర్, అధికారుల తీరుపై భగ్గుమంటున్న ప్రజాగ్రహం

**తిమ్మాపూర్, జూలై 28,(తెలంగాణ వాణి ప్రతినిధి)**
నగరంలోని అల్లునూర్ పరిధిలో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న అసాంఘిక స్క్రాప్ పాత ఇనుప సామాను దందాపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోవడంతో, స్థానిక కార్పొరేటర్, మున్సిపల్ అధికారుల తీరుపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అల్లునూర్ వరంగల్ మెయిన్ రోడ్డును ఆనుకుని ఉన్న 8వ డివిజన్‌లో నివాసం ఉంటున్న వేముల రామకృష్ణ ఇంటి పక్కనే ఎలాంటి అనుమతులు లేకుండా ఓ పాత ఇనుప సామాను స్క్రాప్, ఖాళీ బీరు, మందు సీసాల కొనుగోలు, అమ్మకాల దుకాణం వెలిసింది. భారీ శబ్దాలతో ఇనుప సామాను దించుతుండటంతో వృద్ధులు, అనారోగ్యంతో బాధపడుతున్నవారు, చదువుకునే చిన్నారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పగిలిన బీరు సీసాలు, పేరుకుపోయిన చెత్తాచెదారం కారణంగా ఎలుకలు, పందికొక్కులు, విషపురుగులు మరియు ఈగలు విపరీతంగా పెరిగిపోయాయి. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో డెంగ్యూ, మలేరియా వంటి ప్రాణాంతక జ్వరాలు సోకి స్థానికులు పదే పదే ఆసుపత్రిపాలవుతున్నారు. ఇక్కడికి ప్రతి రోజూ మున్సిపల్ ట్రాక్టర్లు, ఆటోలలో వచ్చే మున్సిపల్



సిబ్బందే ప్లాస్టిక్ సామానును ఈ దుకాణంలో అమ్ముతున్నారనేదానికి పక్కా ఆధారాలున్నాయని బాధితుడు ఆరోపిస్తున్నారు. స్థానికుల సమస్యలను పట్టించుకోవాల్సిన స్థానిక కార్పొరేటర్ పూర్తిగా విఫలమయ్యారనే విమర్శలు గట్టిగా వినిపిస్తున్నాయి. ప్రజాప్రతినిధిగా ప్రజల సమస్యలను పరిష్కరించాల్సింది పోయి, కనీసం పట్టించుకోకపోవడం పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఈ సమస్యపై బాధితుడు వేముల రామకృష్ణ మున్సిపల్ కమిషనర్‌కు, మేయర్‌కు, ఎల్ ఎండీ ఎస్సైకి మరియు ప్రజావాణిలో గత ఏడాది నుంచి లెక్కలేనన్నిసార్లు ఫిర్యాదులు చేశారు. సీసీ కెమెరాల్లో రికార్డైన దృశ్యాలు, ఫొటోలు, వీడియోలు అన్నీ సమర్పించినా అధికారుల నుంచి ఒక్క స్పందన కూడా లేదు. అధికారుల అండదండలు ఉన్నాయో ఏమో కానీ.. దుకాణం యజమానులను నిలదీస్తే మరింత దురుసుగా ప్రవర్తిస్తున్నారు. నీకు శబ్దం వస్తుంది, జ్వరాలు వస్తున్నాయి అంటున్నావు కదా.. అయితే నువ్వు ఇల్లు ఖాళీ చేసి శబ్దం రాని చోటికి పో అంటూ బాధితుడిని బెదిరింపులకు గురిచేస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా మున్సిపల్ కమీషనర్ స్పందించి, సంబంధిత శానిటరీ అధికారులతో విచారణ జరిపించాలని.. నిబంధనలకు విరుద్ధంగా



జనావాసాల మధ్య నడుస్తున్న ఈ స్క్రాప్ దుకాణాన్ని తక్షణమే ఊరి అవతలికి తరలించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రజాప్రతినిధుల వైఫల్యాన్ని, అధికారుల నిర్లక్ష్యాన్ని ఎత్తిచూపుతూ ఈ దందాలపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని లేదంటే పెద్దఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరిస్తున్నారు.

## రోగి సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలి : కలెక్టర్ దివాకర టీఎస్

### ఖాళీల భర్తీకి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఆదేశం



**ఖమ్మం, జూలై 28 (తెలంగాణ వాణి):**
ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగి సంరక్షణకు అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు. ఖమ్మం ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో వైద్య సేవలు, ఆసుపత్రి నిర్వహణ, సమస్యలపై వైద్య అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓపీ నిర్వహణలో ప్రామాణిక విధానాలు (ఎస్ఓపీ) తప్పనిసరిగా అమలు చేయాలని, రోగులకు అవ




సరమైన మందులు, వైద్య సామగ్రి అందుబాటులో ఉంచాలని సూచించారు. రోగులు ప్రైవేటుగా మందులు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి రాకూడదని స్పష్టం చేశారు. ఆసుపత్రి, మెడికల్ కళాశాలలో ఖాళీగా ఉన్న వైద్య, పారామెడికల్ పోస్టుల భర్తీకి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. మౌలిక వసతులు, సీసీ కెమెరాలు, పార్కింగ్, భద్రతా ఏర్పాట్లను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. అనంతరం ఆసుపత్రిలోని ఓపీ విభాగం, వార్డులు, ఐసీయూ, మాతా శిశు ఆరోగ్య కేంద్రాలను పరిశీలించి రోగులకు అందుతున్న వైద్య సేవలను తనిఖీ చేశారు. సమావేశంలో అదనపు కలెక్టర్ పి. శ్రీజ, వైద్య అధికారులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ కాంగ్రెస్ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా కూసపాటి శ్రీనివాస్



**కొత్తగూడెం, జూలై 28 (తెలంగాణ వాణి)**
దళిత ఉద్యమ నాయకుడు కూసపాటి శ్రీనివాస్‌ను తెలంగాణ కాంగ్రెస్ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా నియమించారు. కొత్తగూడెంలో జరిగిన రాష్ట్ర ఎస్సీ సెల్ నిర్మాణ సదస్సులో రాష్ట్ర ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కూసపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ, పార్టీ నాయకత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ దళితుల సంక్షేమం, పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని తెలిపారు.

## ఎల్‌నినో ప్రభావంతో ఆరుతడి పంటల వైపు రైతులు దృష్టి సారించాలి

### రైతు నేస్తం 100వ ఎపిసోడ్‌లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచనలు



**ఖమ్మం, జూలై 28 (తెలంగాణ వాణి):**
ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులు తక్కువ నీటితో సాగు చేసే ఆరుతడి, ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారించాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. 'రైతు నేస్తం' 100వ ఎపిసోడ్ కార్యక్రమంలో భాగంగా రఘునాథపాలెం రైతు వేదిక నుంచి ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతులకు



శాస్త్రీయ వ్యవసాయ విజ్ఞానాన్ని అందించడంలో రైతు నేస్తం కీలకంగా పనిచేస్తోందన్నారు. రైతులు ఉద్యాన పంటలు, ఆయిల్‌పామ్ సాగును ప్రోత్సహించాలని, ఆధునిక సాంకేతికత, నీటి యాజమాన్య పద్ధతులను పాటించాలని సూచించారు. ఎరువుల సరఫరా కోసం ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్‌ను వినియోగించుకోవాలని తెలిపారు. కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తల సూచనల మేరకు పంటల ఎంపిక చేసుకోవాలని సూచించారు. తక్కువ నీటితో సాగయ్యే పంటలు, ఉద్యాన పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. అనంతరం రైతు వేదికలో ఏర్పాటు చేసిన విత్తన మేళాను కలెక్టర్ పరిశీలించి రైతులకు ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.